క్లుప్తంగా

ప్లకార్డులతో నిరసన



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

లక్సెట్టిపేట: పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీ ఎంపీలను అకారణంగా సస్పెండ్ చేయడాన్ని కాంగ్రెస్ నాయకులు ఖండించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం వారు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ప్రజాస్వామిక దేశంలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. నాయకులు ఎండీ ఆరీఫ్, చింత అశోక్, సతీశ్, రాజలింగు, ముఖరాంజ, రాజు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్



సీజ్ చేసిన బైక్‌లు

వేమనపల్లి: నేరాల నియంత్రణకే కమ్యూనిటీ పోలీసు కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. మండలంలోని రాజారాం గ్రామంలో కోటపల్లి ఎస్సై సురేష్, స్పెషల్ పార్టీ, పోలీసులతో కలిసి శుక్రవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ కాంటాక్ట్ వల్ల ప్రజల రక్షణ, భద్రత భావం పెరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అపరిచితులు కనిపిస్తే సమాచారం అందించాలన్నారు. గ్రామంలో సరైన వాహనపత్రాలు లేని 15 బైక్‌లను సీజ్ చేశారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మంచిర్యాలఅర్బన్: స్థానిక శ్రీహర్ష వొకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు పలువురిని అలరించాయి. కళాశాల చైర్మన్ పల్లె భూమేష్, ప్రిన్సిపాల్ పోటూ మనోహర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పంటల సాగుకు రుణాలు అందిస్తాం



రైతులతో మాట్లాడుతున్న ఎస్బీఐ మేనేజర్

భీమారం: రైతుల పంటల సాగుకోసం ఎస్బీఐ రుణాలు అందిస్తుందని మేనేజర్ ప్రతీక్‌యాదవ్ తెలిపారు. మండలంలోని నర్సింగాపూర్‌లో ఎస్బీఐ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాత దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీక్‌యాదవ్ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా రుణాలు పొందితే రుణమాఫీ పథకం వస్తే మాఫీ అవుతుందని అన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ అజయ్ ఉన్నారు.

ఉద్యోగావకాశాలు కల్పించాలి

భీమారం: జైపూర్ ఎస్టీపీపీలో భీమారం మండల నిరుద్యోగులకు 30 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో జైపూర్ మండలంలోని నిరుద్యోగులకు ఎస్టీపీపీలో 80 శాతం ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించనున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారని అన్నారు. ఉమ్మడి జైపూర్ మండలంలో భీమారం ఉన్నసమయంలో పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. భీమారం మండలానికి చెందిన నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు గుడిమల్ల వెంకటేష్, బబ్లూ, ఆకుదారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశం వాయిదా

తాండూర్: మండల సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించాల్సిన సమావేశానికి అధికారులు మినహా సభ్యులు హాజరుకాలేదు. దీంతో కోరం లేక పోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. సమావేశాన్ని తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

బెల్లంపల్లి: గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 137వ జయంతిని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల్లో గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితానికి సంబంధించి ప్రదర్శనలు చేశారు. బెల్లంపల్లిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సీవోఈ, కాసిపేట బాలుర గురుకుల, సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, ఇతర పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కాసిపేట గురుకులంలో విద్యార్థులు ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారిని ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ అభినందించారు.

దండేపల్లి: మండల కేంద్రంతోపాటు వెల్గనూర్, కొర్విచెల్మ పాఠశాలల్లో రామానుజన్ జయంతిని నిర్వహించారు. గణితశాస్త్ర అభివృద్ధికి రామానుజన్ చేసిన సేవలను పలువురు కొనియాడారు. విద్యార్థులు గణిత ప్రదర్శనలు ప్రదర్శించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

జన్నారం: కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గణితం ప్రతిబింబించే రంగోళి ముగ్గుల పోటీలు నిర్వహించారు. గణితశాస్త్ర దినోత్సవం సందర్భంగా క్లాస్ లీడర్లకు కట్ట భవానిషూలు పంపిణీ చేశారు. జన్నారం స్లేట్ హైస్కూల్‌లో గణిత శాస్త్ర పరికరాలు, ప్రాజెక్టులు ప్రదర్శన చేశారు. ఉత్తమ ప్రదర్శన చేసినవారికి రేంజ్ అధికారి హఫీజొద్దీన్ బహుమతులు అందజేశారు. వివేకానంద పాఠశాలలో చిన్నారులు గణిత శాస్త్ర ప్లకార్డులతో రామానుజం గురించి వివరించారు. హెచ్‌ఎంలు కట్ట రాజమౌళి, శ్రీకాంత్‌రెడ్డి, సతీశ్ గౌడ్, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: స్థానిక శిశుమందిర్, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గణిత ప్రదర్శనలను ఉపాధ్యాయులు పరిశీలించారు. హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

కోటపల్లి: కోటపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గణితంపై క్విజ్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి హెచ్‌ఎం లావణ్య బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు మమత, శ్రీనివాస్, సుధారాణి పాల్గొన్నారు.



మంచిర్యాల కేజీబీవీలో అంకెలతో విద్యార్థుల ప్రదర్శనలు

మంచిర్యాలఅర్బన్: గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, డ్రాయింగ్, రంగోళి, క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణిత ప్రదర్శనను విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు. హెచ్‌ఎం భీంరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- శ్రీ చైతన్య పాఠశాలలో రంగవల్లులతో రామానుజం చిత్రపటం, భట్టాచార్య, వృక్షారంలో గణితం ప్రదర్శించారు. హెచ్‌ఎం జోబిన్, ఇన్‌చార్జి రాజు, ప్రైమరీ ఇన్‌చార్జి వెన్నెల ఉన్నారు.
- నారాయణ హైస్కూల్‌లో రామానుజ చిత్రపటానికి కరీంనగర్ జోన్ ఏజీఎం చైతన్యరావు పూలమాలలు వేశారు. ప్రీప్రైమరీ విద్యార్థులు ఎడ్యుకేషనల్ ట్రిప్‌లో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ సందర్శించారు. ప్రిన్సిపాల్ కవిత, లయన్స్‌క్లబ్ గర్మిళ్ల చైర్మన్ వెంకటేశర్ పాల్గొన్నారు.
- కేజీబీవీలో గణిత గుర్తు ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన ఆలోచింపజేసింది. 1729 నెంబర్, త్రికోణంపై సంఖ్యలు తదితర ఆకారాల్లో ఉపాధ్యాయుల సాయంతో ప్రదర్శించారు. స్పెషల్ ఆఫీసర్ స్వప్న ఉన్నారు.
- అల్ఫోర్స్ పాఠశాలలో 100 గణిత నమూనాలు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉన్నారు.
- రైసింగ్ సన్ ప్లేఅండ్ హైస్కూల్‌లో గణిత డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. చతురస్రాకారం, వృత్తం, త్రిభుజఆకారంలో విద్యార్థులు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ ఎండీ ఉస్మాన్‌పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెన్నెల: మండలంలోని నెన్నెల, ఆవుడం, మైలారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత సూత్రాలతో విద్యార్థులు ముగ్గులు వేశారు. పలు ప్రదర్శనలు చేపట్టారు. క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

భీమారం: మండలంలోని బూర్గుపల్లి ప్రభుత్వ పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి ఎస్సై రాజవర్ధన్, హెచ్‌ఎం విజయ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గణితంపై పోటీసులు నిర్వహించగా, గెలుపొందిన వారికి ఎస్సై బహుమతులు అందజేశారు.

రామకృష్ణాపూర్: గద్దెరాగిడిలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు గణితానికి సంబంధించి సుమారు 200 ప్రాజెక్ట్‌లు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ చంద్రమోహన్, అయూబ్, ఫరీదా పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): దొనబండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 1729తో మానవహారంలో ప్రదర్శన ఇచ్చారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హాజీపూర్ మండలం దొనబండలో..



రామకృష్ణాపూర్: ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు



నెన్నెలలో..



అల్ఫోర్స్‌లో విద్యార్థుల ప్రదర్శనలు



భీమారం: నివాళులర్పిస్తున్న ఎస్సై రాజవర్ధన్



కాసిపేట గురుకులంలో విద్యార్థుల ప్రదర్శనలు



దండేపల్లి: రామానుజన్ చిత్రపటం వద్ద హెచ్‌ఎం



జన్నారం: కలమడుగు ప్రభుత్వ పాఠశాలలో..

గంజాయి పట్టివేత

చెన్నూర్: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పట్టణ సమీపంలోని అస్నాద ఎక్స్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా మండలంలోని కిష్టంపేటకు చెందిన రావుల ఆదర్శ పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకుని తనిఖీ చేయగా 500 గ్రాముల గంజాయి లభించింది. జల్సాలకు అలవాటుపడి తక్కువ సమయంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేశాడు. పట్టుకున్న గంజాయిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఐఎన్‌టీయూసీలో చేరిక

కాసిపేట: కాసిపేట గనికి చెందిన టీబీజీకేఎస్, ఏఐటీయూసీకి చెందిన వందమంది కార్మికులు శుక్రవారం సాయంత్రం ఐఎన్‌టీయూసీలో చేరారు. ఏరియా వైస్‌ప్రెసిడెంట్ దేవి భూమన్న, సెంట్రల్ కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ వారికి కండువాలు కప్పారు. సెంట్రల్ జనరల్ సెక్రెటరీ సూర్యనారాయణ సెంట్రల్ సెక్రెటరీ లక్ష్మణ్, పిట్ సెక్రెటరీ రవీందర్, మాజీ జెడ్పీటీసీ సత్తయ్య పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని గుడిపేట మౌంట్ కార్మెల్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వృద్ధులకు కేక్‌తోపాటు దుప్పట్లు విద్యార్థులతో అందించారు. సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ బాలరాజ్, ఫాదర్ ఎబిన్, సిస్టర్ ఆల్ఫీ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

చెన్నూర్: నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ శనివారం పర్యటించనున్నారు. కోటపల్లి మండలం లక్ష్మీపూర్‌లో ఉదయం 8:30 గంటలకు ఐడీఏ పాఠశాల ప్రారంభోత్సవం, క్రిస్మస్ సందర్భంగా చెన్నూర్ మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో 10 గంటలకు దుస్తుల పంపిణీ, జైపూర్‌లో మధ్యాహ్నం 12 గంటలు, మందమర్రిలో 3 గంటలకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీల్లో పాల్గొంటారు.

రిటైర్డ్ హెచ్‌ఎం అంత్యక్రియలు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్ హెచ్‌ఎం కోలేటి శంకరయ్య(88) ఈనెల 20న అనారోగ్యంతో మృతిచెందాడు. కుమారుడు మహేశ్ అమెరికాలో స్థిరపడగా, ఆయన వచ్చేవరకు మృతదేహాన్ని బాడీ ఫ్రీజర్‌లో ఉంచారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుడు, హెచ్‌ఎంగా పనిచేసిన శంకరయ్య మృతి విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆయన అంత్యక్రియలకు హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని గోదావరి నది ఒడ్డున శుక్రవారం అంత్యక్రియలను కుమారుడితో నిర్వహించారు.

నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలి

మంచిర్యాలఅర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న తొలిమెట్టు, ఉన్నత, లక్ష్య కార్యక్రమాల అమలు విజయవంతం చేయడంలో మానిటరింగ్ అధికారులు కీలకమని డీఈవో యాదయ్య అన్నారు. జిల్లా సైన్స్ కేంద్రంలో రూమ్ 2రీడ్ సంస్థ సహకారంతో ఎంఈవో, నోడల్ అధికారు, క్లస్టర్ నోడల్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాల అమలు విజయవంతంతో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాల సందర్శనకు వెళ్లినప్పుడు పరిశీలన చేసి కార్యక్రమాల అమలులో లోటుపాట్లు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సూచనలు ఇవ్వాలన్నారు. సెక్టోరల్ అధికారి చౌదరి, శ్రీనివాస్, యశోధర, సత్యనారాయణమూర్తి, రాజ్‌కుమార్, డీఎస్‌వో మధుబాబు, రూమ్‌టురీడ్ ఇండియా రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

కేసులు సత్వరం పరిష్కరించాలి

శ్రీరాంపూర్: పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలని జైపూర్ ఏసీపీ మోహన్ తెలిపారు. శనివారం ఆయన శ్రీరాంపూర్ సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకుని క్లిష్టతరమైన కేసులను పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ప్రజలు తక్షణ సాయం కోసం 100 డయల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఐ రమేశ్‌బాబు, ఎస్సై రాజేశ్ ఉన్నారు.

మందమర్రి పోలీస్‌స్టేషన్ తనిఖీ

మందమర్రిరూరల్: మందమర్రి పోలీస్‌స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య శుక్రవారం సందర్శించారు. సర్కిల్ పరిధిలోని రికార్డులు, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై చంద్రకుమార్ ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న బెల్లంపల్లి ఏసీపీ సదయ్య

సాహు, పూలే, అంబేద్కర్ జాతర జయప్రదం చేయాలి

బెల్లంపల్లి: మహారాష్ట్రలోని సిరొంచలో ఈనెల 24,25 తేదీల్లో నిర్వహించే సాహు మహారాజ్, మహాత్మా జ్యోతిబాపూలే, బీఆర్ అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలని దిక్సూచి నేతకాని మహార్ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ జిల్లా అధ్యక్షుడు దుర్గం స్వామి, సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం సిద్దార్థ రాంమ్మూర్తి కోరారు. బెల్లంపల్లిలో శుక్రవారం జాతర పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలను కలుపుకుని అంబేద్కర్ వారసులు ప్రతి ఏటా జాతరను నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జుమ్మిడి గోపాల్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నాయకులు జాడి రాజేశ్, రాము, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఘనంగా వెంకటస్వామి వర్ధంతి



బెల్లంపల్లి: పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కాంగ్రెస్ నాయకులు



రామకృష్ణాపూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



చెన్నూర్: వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామకృష్ణాపూర్: కేంద్ర మాజీమంత్రి, స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాకా) వర్ధంతిని జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రామకృష్ణాపూర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం కాకా చేసిన సేవలను కొనియాడారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లెరాజు, గోపతిరాజయ్య, మహంకాళి శ్రీనివాస్, యాకూబ్ అలీ,వొడ్నాల శ్రీనివాస్, కనకరాజు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: ఏఎంసీ చౌరస్తాలో కాకా విగ్రహానికి మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమూరి సూరిబాబు, నాయకులు పూలమాల వేశారు. కాకా సేవా సమితి ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కాసర్ల యాదగిరి నిరుపేద కూలీలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎండీ అఫ్జల్, నాతరి స్వామి, మల్లారపు చిన్నరాజం, జయరాం, రాయమల్లు, రాజనర్సు, మంతెన మల్లేశ్, దుర్గం గోపాల్, సత్తిబాబు, వెంకటస్వామి, ప్రదీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్: స్థానిక శ్రీసాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నాయకులు దుప్పట్లు పంపిణీ, అన్నదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బాపురెడ్డి, చెన్న నారాయణ, చెన్నూరి శ్రీధర్, పాతర్ల నాగరాజు, తనుగుల రవి, మహేశ్, శ్రావణ్, అన్వర్, అజ్జు, సుల్తాన్, సిరాజ్, మహేశ్, అనిల్ పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: చిర్రకుంటలోని ప్రభుత్వ పాఠశాలలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఒడ్నాల కొమురయ్య ఆధ్వర్యంలో కాకా చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ విజయశ్రీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచందర్, తిరుపతి, నర్సింగ్, సంపత్‌రావు, శంకర్ తదితరులు ఉన్నారు. పట్టణంలోని మనోవికాస్ పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఉపేందర్‌గౌడ్, సుదర్శన్, ఉన్నారు.

కోటపల్లి: మండలకేంద్రంలో కాకా వర్ధంతిలో సంపత్, సత్యగౌడ్, నారాయణ, సమ్మయ్య, సాయి, రోమజీ, ఆశోక్, మల్లికార్జున్, ప్రేమ్‌సాయి, రాజేశ్, సురేశ్, సాయికుమార్, సంపత్ పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కాసిపేట: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాకా చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సెక్రెటరీ రాపర్తి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ రౌతు సత్తయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వంశీధర్‌రావు, నాయకులు సిద్దం తిరుపతి, నస్పూరి నర్సింగ్, సత్తయ్య, లక్ష్మణ్, రాములు ఉన్నారు.

తాండూర్: మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీలు సూరం రవీందర్‌రెడ్డి, సిరంగి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్‌రావు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రత్నాకర్ రావు, డైరెక్టర్ మాసాడి తిరుపతి, సర్పంచ్ అస్స రమేశ్, నాయకులు సూరం దామోదర్‌రెడ్డి, సాంబయ్య, శ్రీనివాస్, షేక్ అహ్మద్ పాల్గొన్నారు.

జైపూర్: మండల కేంద్రంలో కాకా చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్‌రెడ్డి, ఫయాజ్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

రామకృష్ణాపూర్: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రాన్ని అందించినట్లు దివ్యాంగుల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మెడపట్ల సతీశ్ తెలిపారు. దివ్యాంగుల రోస్టర్ పాయింట్లు పది లోపు తగ్గించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని, అర్హులైన దివ్యాంగులందరికీ లోన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. కొల్లి నాగేశ్వర్‌రావు, రమణి, నరేశ్, సత్తయ్య పాల్గొన్నారు.



మంత్రికి వినతిని అందిస్తున్న దివ్యాంగులు

పథకాల అవగాహనకే సంకల్పయాత్ర

నెన్నెల: కేంద్ర పథకాలపై అవగాహన కోసమే వికసిత్ భారత సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నామని నెన్నెల టీజీబీ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ ఇందూరి శశికళ అన్నారు. గొల్లపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన సంకల్పయాత్రలో వారు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యదర్శి రంజిత్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందూరి రమేశ్, హెచ్‌పీ గ్యాస్ డీలర్ సుంకరి రవి పాల్గొన్నారు.

నేడు సింగరేణి డే వేడుకలు

శ్రీరాంపూర్: సింగరేణి డే వేడుకలను శ్రీరాంపూర్‌లోని ప్రగతి మైదానం ముస్తాబైంది. శనివారం సింగరేణి డేను ఇక్కడ ఘనంగా నిర్వహించనున్నారు. మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. వేదికను అలంకరించారు. ఉదయం స్టాల్స్‌తో కార్యక్రమం ప్రారంభమవుతుందని, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని డీజీఎం(పర్సనల్) అరవిందరావు తెలిపారు.

సొంతింటి కల నెరవేరుస్తాం

సింగరేణిలో సీఐటీయూని గెలిపిస్తే కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని యూనియన్ జనరల్ సెక్రెటరీ మంద నర్సింహారావు తెలిపారు. శుక్రవారం ఆయన ఆర్కే 5, ఎస్సార్పీ 1గనిపై ఆయన కార్మికులతో మాట్లాడారు. కొందరు నాయకులు ఎన్నికల సమయంలో చొక్కాలు మార్చినట్టుగా యూనియన్ కండువాలు మారుస్తున్నారన్నారు. దీన్ని కార్మికులు గమనిస్తున్నారని తెలిపారు. తాము గెలిస్తే కార్మికుల పెండింగ్ సమస్యలు పరిస్కరిస్తామన్నారు. యూనియన్ బ్రాంచి అధ్యక్షుడు గుల్ల బాలాజీ, కార్యదర్శి గోదారి భాగ్యరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కస్తూరి చంద్రశేఖర్, నాయకులు అజయ్, బానే సుధాకర్ పాల్గొన్నారు.

'ఓట్లు అడిగే హక్కు లేదు'

సింగరేణిలో ఇప్పటివరకు గెలిచిన సంఘాలు కార్మికులను ఓట్లు అడిగే హక్కు లేదని హెచ్‌ఎంఎస్ శ్రీరాంపూర్ బ్రాంచి ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆర్కే న్యూటెక్ గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులతో మాట్లాడారు. ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, టీబీజీకేఎస్ సంఘాల వల్ల కార్మికులకు ఎలాంటి లాభం లేదన్నారు. కార్మికుల సమస్యల కోసం నిరంతరంగా పోరాటం చేస్తున్న హెచ్‌ఎంఎస్‌ను ఆదరించి గెలిపించాలన్నారు. యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి అనిల్ రెడ్డి నాయకులు గొల్ల సత్తన్న దుర్గం లక్ష్మణ్ అశోక్, పెద్దన్న, వినయ్, సదానందం పాల్గొన్నారు.

టీబీజీకేఎస్‌ను గెలిపించండి

మందమర్రిరూరల్: కారుణ్య నియామకాల పేరిట సాధించిన టీబీజీకేఎస్‌ను గెలిపించాలని ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ కోరారు. ఏరియాలోని కేకే-5 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. జాతీయ కార్మిక సంఘాలను గెలిపిస్తే హక్కులు కాలరాస్తారని అన్నారు. సంఘం నాయకులు రాజశేఖర్, వీరారెడ్డి, రవీందర్, సారయ్య, రాంచందర్ ఉన్నారు.